



నేటి దినపత్రిక సూర్య
19 వ వసంతంలోకి ...
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
ఆదివారం 8 ఫిబ్రవరి 2026 పేజీలు 8

### గుమ్మడిదుర్రులో...

# ఖననానికి స్థలమే కరువై?

- ఆరడుగుల జాగా కోసం ఎస్సీల ఎదురుచూపులు
- ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్నా స్పందనేది..!
- చిన్నపాటి స్థలంలో పూడ్చిపెట్టలేక కన్నీరు పెట్టుకుంటున్న వైనం

(నక్కా వెంకట్ ఎన్టీఆర్ జిల్లా బ్యూరో చీఫ్ మేజర్ న్యూస్)



మానవ జన్మ పుట్టుకలో కష్టాలు ఉంటాయి...సంతోషం ఉంటుంది. పుట్టినప్పుడు ఏదీ తీసుకురాము చనిపోయినప్పుడు ఏమీ తీసుకుపోలేము.. కానీ ఆరడుగుల జాగా కోసం గుమ్మడిదుర్రు గ్రామస్థులు ఏళ్ళ తరబడి ఎదురుచూస్తూనే ఉన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఏ ప్రజాప్రతినిధి సర్పంచ్ నుంచి ఎమ్మెల్యే, మంత్రి వచ్చినా వీళ్ళ ఓట్లే కీలకం. ఎన్నికల ముందు ఎస్సీ స్మశాన వాటికకు స్థలం కేటాయిస్తామంటారు కాని గెలిచిన తర్వాత గ్రామస్థుల వైపే చూడరనేది గ్రామస్థుల ఆరోపణ. ఇక వివరాల్లోకి వెళితే జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచి ప్రోలు మండలం గుమ్మడిదుర్రు గ్రామంలో దాదాపు అత్యధికంగా ఎస్సీలే ఉంటారు. వీళ్ళంతా పేద, మధ్య తరగతి ప్రజలే అత్యధికంగా ఉంటారు. కొంతమంది భూస్వాములు ఉన్నా వారి స్థలంలోనే చిన్నపాటి సమాధి ఏర్పాటు చేసుకున్నా మిగిలిన వారంతా స్మశాన వాటికనే ఆశ్రయించాల్సిన పరిస్థితి. అయితే గతం నుంచి గుమ్మడిదుర్రు గ్రామస్థులు తమకు ఒక స్మశాన స్థలం కేటాయించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్నా పట్టించేకోవడంలేదని గ్రామస్థులు చెబుతున్నారు. మరోవైపు అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేజారిన గ్రామస్థులు ఇక వారితో అవ్వదులే అనుకుంటూ చందాలు వేసుకొని ఒక ప్రైవేటు స్థలాన్ని కొనుగోలు చేశారని సమాచారం. ప్రస్తుతం ఆ స్మశాన వాటికి నిండుకోవడం అదికూడా చిన్నపాటి స్థలం కావడంతో ఒకదానిపైన మరొక మృతదేహాన్ని పూడ్చే దుస్థితి తలెత్తుతుందని గ్రామస్థులు వాపోతున్నారు. గత, అంతకముందు ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని ప్రస్తుతం సర్పంచి వైసిపి కి చెందిన నేతే ఉన్నా మేము అధికారంలో లేము కదా అనే దాటవేసే ధోరణి అవలంబిస్తున్నారని చెబుతున్నారు గ్రామస్థులు. అదేవిధంగా స్థానికంగా ఉన్న టిడిపి నేతలు కాని అధికారులకు విన్నవించకున్నా ఎస్సీ స్మశాన వాటిక స్థలం మాటే మాట్లాడడం లేదని వాపోతున్నారు. కాని చనిపోయిన వారికి ఆరడుగుల స్థలాన్ని కూడా కేటాయించలేకపోతున్నామని మృతుల బంధువులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. చూడాలి ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మేల్కొని ఎస్సీలతో పాటు మిగిలిన వారికి స్మశాన వాటిక స్థలాలను కేటాయించడంపై దృష్టిపెడతారో లేదోనని....

# మహనీయుల స్ఫూర్తి పథంలో పయనించండి






- ఇష్టపడి చదువుతూ ఉన్నత స్థానాలకు ఎదగండి
- లక్ష్య సాధనలో అడ్డంకులను ధైర్యంగా అధిగమించండి
- ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఎందరో గొప్పవారయ్యారు
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్

కొండపల్లి, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ : అబ్దుల్ కలాం వంటి మహనీయుల స్ఫూర్తి పథంలో నడుచుకుంటూ విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. లక్ష్య సాధనలో ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా

2

(మొదటిపేజీ తరువాయి)

## మహనీయుల స్ఫూర్తి పథంలో పయనించండి

చేసుకొని పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే ఎందరో గొప్పవారయ్యారు**

**శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే ఎందరో గొప్పవారయ్యారని.. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదువుకొని జీవితంలో ఉన్నతస్థానాలకు ఎదగాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మన జిల్లా కలెక్టర్ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఈస్థాయికి చేరుకున్నారన్నారు. ఇలాంటివారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. కొండపల్లి బాలికల జెడ్‌పీ హైస్కూల్ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పనతో పాటు మైదానం అభివృద్ధికీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు కూడా అందిస్తామని వెల్లడించారు. చిన్నారులు విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాల్సిన అవసరముందని.. ఈ దిశగా విద్యాబోధన జరగాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడానికి మంత్రివర్యులు నారా లోకేష్ ప్రత్యేక దృష్టిపెట్టారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు, యూనిఫామ్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని ఈ సందర్భంగా శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ చిన్నారులకు సూచించారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థినుల మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం సందర్భంగా గౌరవ ప్రజాప్రతినిధులు, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థినులకు శాసనసభ్యులు సమకూర్చిన క్రీడాసామగ్రిని పరిశీలించారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, కొండపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్ సీహెచ్ చిట్టిబాబు, ఎంపీపీ పి.జ్యోత్స్న, హెచ్‌ఎం హేమలత, స్థానిక పెద్దలు ఎ.రామమోహనరావు (గాంధీ), స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్‌ఎంసీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 10 గ్రామాలలో రీ సర్వే పూర్తి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల మండలములో ఇప్పటివరకు రీ సర్వే 10 గ్రామములు పూర్తి అయిందని తహసిల్దార్ విజయప్రసాద్ శనివారం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం ( డ్రాఫ్ట్ ఆర్ వో ఆర్ ) మంజూరు చేయుటకు నమూనా రావటం జరిగిందన్నారు. రుద్రవరం, చిలకలపూడి, మల్లంపల్లి, దేవరకోట, దాలిపర్రు, చిట్టూరు, పూషడం, కొత్తపల్లి, తాడేపల్లి, వేములపల్లి, సదరు పట్టాదారు పాసు పుస్తకముల నమూనాను గ్రామ రెవిన్యూ అధికారులు వద్ద ఉన్నాయని ఆయా గ్రామములలో భూములు ఉన్న రైతులు వెంటనే, నేడు, రేపు సంభందిత గ్రామ రెవిన్యూ అధికారిని కలసి మీ భూమి వివరములు తెలుసుకోవాలన్నారు, ఫోటో, ఆధార్ నెం. ఫోన్ నెంబరు, కులము లను సరిచూసుకొని, సరిగా లేనిచో గ్రామ రెవిన్యూ అధికారి వారికి తెలియ పరచి సమాచారము ఇచ్చి వేలిముద్రగాని, కళ్ళు గాని, ముఖం గాని ఈ కేవైసీ వేయాలన్నారు. గ్రామ రెవిన్యూ అధికారి వారు సరిచేసిన వివరములను మాత్రమే కొత్తగా వచ్చు పట్టాదారు పాసు పుస్తకముల ముద్రణకు పంపబడునని తహసిల్దార్ తెలిపారు. పైన తెల్పిన గ్రామముల యందు భూములు ఉన్న రైతులు సహకరించి మీ వివరములు చుసుకోనవల్సినదిగా తహసిల్దార్ బి విజయ ప్రసాద్ ఆయా గ్రామముల రైతులకు తెలియజేశారు..

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, ప్రజా రవాణా శాఖ ప్రధాన కార్యదర్శిగా ఎజ్రా శాస్త్రి ఎన్నిక




**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కేంద్ర కార్యాలయంలో ప్రజా రవాణా శాఖ విభాగానికి చెందిన ప్రజా రవాణా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం యొక్క రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా నెల్లూరుకు చెందిన కె.ఎజ్రా శాస్త్రిని ఏపీజిఏ రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్య నారాయణ నియమించారు. జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో శాస్త్రిని ఏకగ్రీవంగా ఎన్నుకొనుట జరిగింది. రిటైర్ అయిన ప్రస్తుత ప్రధాన కార్యదర్శి థామస్‌ని సంఘ గౌరవ సలహాదారుగా ఎన్నికైనట్టు రాష్ట్ర అధ్యక్షు లు కేదారేశ్వరరావు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆంజనేయులు, రత్తయ్య, ఇమ్మానుయేల్,ఉమామహేశ్వరరావు,రామకృష్ణ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి




**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వామినాధన్ కమీషన్ సిఫార్సులను అమలుచేసి సి టు ప్లస్ విధానంతో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలనీ, విత్తన చట్టాన్ని రద్దుచేయాలనీ, కొత్త కౌలు చట్టాన్ని రద్దుచేసి పాతచట్టాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ నగదును జమచేయాలనీ, కొత్తఉపాధి చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని పునరుద్ధరించాలని, ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పనిదినాలు కల్పించి రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని కోరారు. డిమాండ్ల సాధనకోసం ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ, సిపిఐ అవనిగడ్డ, పామర్రు నియోజక వర్గ కార్యదర్సులు గుత్తికొండ రామారావు, శ్రీనివాసరావు, ఏ ఐ వై ఎఫ్ నాయకులు గంగాధరరావు, సిపిఎం నాయకులు వాకా రామచంద్ర రావు, యద్దనపూడి మధు, మొహమ్మద్ కరీముల్లా, బండారు కోటేశ్వరరావు, సిపిఐ ఎం ఎల్ పార్టీ నాయకులు పరుచూరి జనార్ధన రావు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల కంటి ఆరోగ్యానికి భరోసా

**కొండపల్లి, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ :** గౌరవ ముఖ్యమంత్రి, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అంధత్వ నివారణ సంఘం ద్వారా పాఠశాలల విద్యా ర్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా లోని పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, మొత్తం 3,325 మంది విద్యార్థుల్లో దృష్టిలోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు అందించే కార్యక్రమంలో భాగంగా కొండపల్లి జెడ్పీ బాలికల పాఠశాలలో 65 మంది విద్యార్థులకు కలెక్టర్, శాసనసభ్యులు శనివారం కళ్లద్దాలు పంపిణీ చేశారు.

## జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పురిటిగడ్డ పీహెచ్సీ వారి సహకారంతో చల్లపల్లి జడ్పీహైస్కూల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఆప్తాలమిక్ అధికారి డాక్టర్ మన్నే శ్రీలక్ష్మి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి 43 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు శనివారం సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి చేతులమీదుగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మన్నే శ్రీలక్ష్మి, సీహెచ్వో సుమతి, ఎంఎలెచ్పి సునీత, ఏఎన్ఎం జయంతి, నాగలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజా, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వికాస జాబ్ మేళా నిర్వాహణ విజయవంతం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎన్టీఆర్ వికాస, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ – సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు శనివారం గుంటుపల్లిలో జాబ్ మేళా" నిర్వహించారు జిల్లా ఉపాధి కల్పన అధికారి సి. మధుభూషణ్ రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు సంయుక్తంగా తెలియజేసారు. ఈ జాబ్ మేళా లో మొత్తం 91 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా వారిలో 68 మంది వివిధ ప్రైవేట్ కంపెనీలకు ఎంపికయ్యారు. అలాగే మరో 14 మంది తదుపరి ఇంటర్వ్యూలకు షార్ట్లిస్ట్ కబడినారు అని తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముఖ్య అతిధిగా పాల్గొని నిరుద్యోగ యువత ప్రభుత్వం, ఎన్టీఆర్ వికాస ద్వారా ఏర్పాటు చేసే జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వికాస మేనేజర్ వశీశీ, ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, శ్రీనివాస్ రావు, నైపుణ్యాభివృద్ధి అధికారి, ఏపీఎస్ఎస్‌డీసీ, ఎంపీడీఓ, ఇబ్రహీంపట్నం ఎంఆర్ఓ, ఇబ్రహీం పట్నం, తేజస్విని, మేనేజర్, రైజ్ హాజరయ్యారు.

## 'సపోర్ట్ పర్సన్స్' నియామకానికి నిర్ణయం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** లైంగిక వేధింపులకు గురైన బాలలకు అండగా నిలిచేందుకు, వారికి న్యాయపరమైన, మానసిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. పోక్సో (ఫ్రాజుూా) చట్టం–2012, సెక్షన్ 39 ప్రకారం.. బాధితులకు కేసు విచారణకు ముందు, విచారణ సమయంలో మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ ఇచ్చేందుకు "సపోర్ట్ పర్సన్స్"ను నియమించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ బాలల సంక్షేమం, సంస్కరణల సేవలు, వీధిబాలల సంక్షేమ శాఖ సంచాలకులు ఎం. వేణుగోపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకట నలో తెలిపారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మార్గదర్శకాల మేరకు ఈ నియామకాలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలిపి మొత్తం 28 మంది సపోర్ట్ పర్సన్స్‌ను నియమిస్తారని ప్రతి జిల్లాకు ఒకరు చొప్పున ఈ నియామకాలు ఉంటాయన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సంచాలకులు, సంబంధిత జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ఈ నియామక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించబడుతుందన్నారు. లైంగిక వేధింపులకు గురైన పిల్లలకు న్యాయ విచారణ సమయంలో తోడుగా ఉంటూ, వారికి అవసరమైన కౌన్సెలింగ్ అందించడం వీరి ప్రధాన బాధ్యత అని అన్నారు. పోస్టులకు కావాల్సిన విద్యార్హతలు, విధులు , ఇతర నిబంధనలతో కూడిన ప్రత్యేక నోటిఫికేషన్లను ఆయా జిల్లాల కలెక్టర్లు త్వరలోనే విడుదల చేస్తారన్నారు. బాధితులైన బాలలకు భరోసా కల్పించి, వారి హక్కులను కాపాడటమే ఈ నియామకం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని వేణుగోపాల్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఐబీఎం క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో ఐబీఎం క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కావడం ఆంధ్రప్రదేశ్ సాంకేతిక చరిత్రలో మైలురాయిగా నిలిచిందని మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్ పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి క్వాంటం టెక్నాలజీలో అగ్రగామిగా ఉన్న ఐబీఎంతో భాగస్వామ్యం ద్వారా ఈ సెంటర్ స్థాపన, అమరావతిని గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌పై నిలబెట్టే వ్యూహాత్మక నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రాన్ని భవిష్యత్ ఆధారిత జ్ఞాన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ఇది బలమైన పునాది అని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించిన "నోబెల్ లక్ష్య పరిశోధన నిధి" రూ.100 కోట్లు రాష్ట్ర శాస్త్రీయ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తాయని రఘురామ్‌అన్నారు. క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం కమ్యూనికేషన్, ఆధునిక ఫిజిక్స్, కృత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ రంగాల్లో అత్యాధునిక పరిశోధనలకు ఈ నిధి దోహదం చేయనుందని తెలిపారు. యువ శాస్త్రవేత్తలకు అంతర్జాతీయ ప్రమాణాల ఫెలోషిప్‌లు, ప్రపంచ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలు, పరిశ్రమలతో అనుసంధానం, స్టార్టప్‌లకు ప్రోత్సాహం వంటి అంశాలకు ఇది కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. క్వాంటం వ్యాలీ ఆవిష్కరణతో అమరావతి భవిష్యత్తు సాంకేతిక కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని ఆయన అన్నారు. ప్రపంచ దేశాలు సాంకేతిక ఆధారిత ఆర్థిక వ్యవస్థల వైపు వేగంగా పయనిస్తున్న సమయంలో, ఆంధ్రప్రదేశ్‌ను వెనుకబడనివ్వకుండా ముందుండే రాష్ట్రంగా నిలబెట్టాలన్న ముఖ్యమంత్రి సంకల్పం అభినందనీయం అని తెలిపారు. భవిష్యత్తులో నోబెల్ స్థాయి పరిశోధనలు ఆంధ్రప్రదేశ్ నేల నుంచే వెలువడాలన్న లక్ష్యం రాష్ట్ర యువతకు స్ఫూర్తి నింపుతుందని అభిప్రాయపడ్డారు. ఇది కేవలం ఒక టెక్నాలజీ ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా రాష్ట్ర భవిష్యత్తును నిర్వచించే విజన్ అని నెట్టెం రఘురామ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దే ఈ నిర్ణయం దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని, రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి దూరదృష్టి నిర్ణయానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. క్వాంటం వ్యాలీ, ఐబీఎం క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్, నోబెల్ లక్ష్య పరిశోధన నిధి ఈ మూడు కలిసి ఆంధ్రప్రదేశ్‌ను సాంకేతిక శక్తిగా, జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచ వేదికపై గర్వంగా నిలిచే రాష్ట్రంగా తీర్చిదిద్దనున్నాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# యల్.బి.ఆర్.సి.ఇలో ఘనంగా 28వ వార్షికోత్సవ వేడుకలు






**మైలవరం, మేజర్ న్యూస్ :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 28వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మైలవరం శాసన సభ్యులువసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ తాము పుట్టి పెరిగిన ఊరు ను మర్చిపోకుండా, ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఇటువంటి కళాశాల ను నిర్మించడం ఎంతో గర్వకారణం అన్నారు. మైలవరం పరిసర గ్రామలనుంచి వేల మంది విద్యార్ధులు చదువుకోవటానికి అవకాశం కల్పించిన లకిరెడ్డి బాలిరెడ్డి వారి కుటుంబాన్ని ప్రస్తుతిస్తూ వారికి ఎల్లపుడూ తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్ధిని, విధ్యార్దులు టెక్నాలజీలో వచ్చే మార్పులకనుగుణంగా తమ భవిష్యత్తును రూపుదిద్దుకోవాలని, ఉద్యోగాలు కల్పించే స్ధాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి శిరీష.పమ్మి, కన్సల్టింగ్ ప్రాక్టీస్ డైరెక్టర్,ఒరాకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్, వారు గౌరవ అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ విద్యార్ధిని, విధ్యార్దులు చదువుతో పాటు వివిధ రకాల సర్టిఫికేషన్ కోర్సు లను నేర్చుకోవాలని,కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ లలో ప్రావీణ్యతను పెంపొందించుకోవాలని క్వాలిటీస్ నేర్చుకోవాలని, దానినిసరైన రీతిలో ప్రదర్శించగలిగినపుడే తమ లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. జీవితంలో ఒకసారి ఓడిపోయిన తట్టుకొని నిబడగలగాలని తెలుపుతూ తన జీవితంలో జరిగిన కొన్ని సంఘటనల్ని ఉదహరించారు. కళాశాల కో.ఫౌండర్, హానరరీ ఛైర్మన్ శ్రీ.లకిరెడ్డి జయప్రకాష రెడ్డి మాట్లాడుతూ తల్లితండ్రుల శ్రమను గ్రహించి,అధ్యాపకులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు కళాశాల కు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్దులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్క విద్యార్థి చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి క్రమశిక్షణతో ఉంటే తద్వారా జీవితంలో రాణించగలరని తెలిపారు. కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆయన తన కుమారులను లకిరెడ్డి రాజ్ కుమార్ రెడ్డి, పసంద్ కుమార్ రెడ్డి కళాశాల లోని వారందరికీ పరిచయం చేశారు. కళాశాలలోనే వివిధ పోటీలలో పాల్గొని సాంకేతికతను అందిపుచ్చుకొని అలాగే పోటీ ప్రపంచంలో రాణించడానికి అవసరమైన స్కిల్స్‌ను తయారు చేసుకోవాలని క్యాంపస్ లోనే ఉద్యోగ ప్రయత్నాలలో సఫలం కావాలని కోరారు. కళాశాల లో చదువుతో పాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగు పర్చుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్దులకు వివిధ రకాల ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు, మెరిట్ విద్యార్ధులకు ప్రశంసాపత్రాలు అందచేసారు. అనంతరం విద్యార్ధిని,విద్యార్ధులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కేరళ విద్యార్థులు తమ ఆటపాటలతో ఆహుతులను ఎంతగానో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు జి.శ్రీనివాస రెడ్డి, లకిరెడ్డి బాలిరెడ్డి ఛారిటబుల్ ట్రస్టీలు లకిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, లకిరెడ్డి రాజ్ కుమార్ రెడ్డి, పసంద్ కుమార్ రెడ్డి, గోగులమూడి సాంబశివా రెడ్డి,.సచ్చిదానందం, ఎస్.వి.నివృత రావు, ఫౌండర్ ఫ్యామిలీ మెంబెర్, యస్.వి.యస్.దేవస్థానం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, పాల్గొన్నారు.చివరిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.రమేష్ రెడ్డి వందన సమర్పణ చేసారు.

# మాజీ మంత్రి జోగి రమేశ్ కుటుంబాన్ని పరామర్శించిన వైయస్ఆర్‌సీపీ నేతలు



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నంలో టీడీపీ గూండాలు పెట్రోలు బాంబులతో తెగబడిన జోగి రమేశ్ ఇంటిని పరిశీలించిన శాసన మండలి విపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్ కుమార్, కుంభా రవిబాబుఅధైర్యపడొద్దని.. మేమంతా అండగా ఉంటామని జోగి రమేశ్ కుటుంబానికి నేతల భరోసా ఇచ్చారుఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూజోగి రమేష్ అన్న మాటల్లో తప్పేమిటని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. చిప్ లేని వారు మాత్రమే ఇలాంటి పనులు చేస్తారని అన్నారు. ఇళ్లమీద పడి దాడులు చేయడం ఏంటని బొత్స సత్యనారాయణ నిలదీశారు. దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి.. దాడులు చేయించుకున్న వారిపై నాన్ బెయిల్ బుల్ కేసులు పెడతారా? అని బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలసులు, గూండాలు కలసి దాడులు చేస్తారా? అని ప్రశ్నించారుముందు రోజు అంబటి రాంబాబు ఇంటి మీద దాడి చేసి, మరుసటి రోజు జోగి రమేష్ ఇంటిపై దాడి చేయడం ఎంత వరకూ కరెక్ట్ అని అన్నారు. ఇంటిపై దాడి చేస్తే ఏ కేసులు పెట్టాలి? ఏ సెక్షన్లు పెట్టాలి? అలాగే జనసమీకరణ చేస్తే నాన్ బెయిల్ బుల్ కేసులు పెడతారా? ఇలాంటిది ఎక్కడైనా చూశామా? అని బొత్స సత్యనారాయణ కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. పోలీసులు కూటమి గూండాలకు ఎస్కార్టుగా వస్తున్నారా? అంటూ ఫైర్ అయ్యారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ

**గన్నవరం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా గురువారం గన్నవరం పోలీస్ స్టేషన్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు విద్యార్థినీ, విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు."డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు", "డ్రగ్స్ వాడకం జీవితాలను నరకం చేస్తుంది" అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీగా ముందుకు సాగారు. గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.వి. శివప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సబ్ ఇన్స్పెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఎలా నాశనం అవుతుందో వివరించారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనీల కూడా విద్యార్థులకు విలువైన సూచనలు చేశా. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లనపల్లి ప్రధానోపాధ్యాయులు కొల్లి సత్య జగదీశ్వరరావు సమన్వయం చేశారు. ప్రసాద్ డాన్స్ అకాడమీ విద్యార్థినీ, విద్యార్థులు మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలను ప్రతిబింబించే నాటికను ప్రదర్శించి అందరినీ ఆలోచింపజేశారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం, స్రవంతి హై స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల, సాంఘిక సంక్షేమ హాస్టల్ గన్నవరం విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్



మడుపల్లి బాలకృష్ణమూర్తి, కన్వీనర్ కర్రా వరప్రసాద్, అధ్యక్షుడు వీసం ప్రసాదరావు, కార్యదర్శి వి.వి. కృష్ణమోహన్, గౌరవ సలహాదారు గన్నే వెంకటరావు, సభ్యులు కనగాల వెంకటేశ్వరరావు, డాక్టర్ మద్దుకూరి విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్షుడు జి.వి. రవిబాబు, కార్యదర్శి నాగరాజు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ మువ్వల ప్రకాష్, స్రవంతి హై స్కూల్ ఉపాధ్యాయులు గోనె నరసింహారావు, బాపట్ల రవికుమార్, ఎస్.ఎన్. రావు, కిషోర్ కుమార్ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.




## 21 నుంచి సీగ్రామ్స్ రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ సీజన్ 4

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఒక చారిత్రాత్మక, అనుభవపూర్వకమైన మ్యూజిక్ ఫెస్టివల్ సీగ్రామ్స్ రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ సీజన్ ఫోర్‌తో మళ్ళీ వచ్చింది. ఇది బాలీఉడ్‌కు చెందిన చిరస్మరణీయమైన మెలొడీలను, హిప్-హాప్ లోని ఉద్రూతలూగించే బీట్లతో మేళవిస్తుంది. మునుపటి ఎడిషన్ల అద్భుతమైన విజయాల నేపథ్యంలో ముందడుగు వేస్తూ ఈ సంవత్సరం రాయల్‌ స్టాగ్ బూమ్‌బాక్స్, అత్యంత ఆశయపూర్వకమైనదిగా రూపొందనున్నది. దీనిలో అత్యంత పేరుప్రఖ్యాతులను పొందిన భారతీయ, అంతర్జాతీయ మ్యూజికల్ టాలెంట్ల అసామాన్యమైన శ్రేణి ఉంది. ఈ కళాకారులు వైజాగ్, కోల్‌కతా, ముంబయ్, మొహాలీల్లో మల్టీ సిటీ టూర్ చేస్తారు. సీజన్ 4 కోల్‌కతాలో ఈ నెల 21న ప్రారంభమవుతుంది. ఈ సంవత్సరపు శక్తి నిండిన లైనప్‌లో అంతర్జాతీయ సంచలన తార అలన్ వాకర్, ర్యాప్ సూపర్‌స్టార్ బాద్‌షా, చార్ట్-టాపర్స్ అర్మాన్ మలిక్, డివైన్‌లు ఉన్నారు. వారితో పాటు సుస్వరం కలిగిన నీతి మోహన్, నిఖిత గాంధి, రష్మీత్ కౌర్, శ్రీరామ చంద్ర, లెజెండరీ బ్యాండ్ ఫాజిల్స్ ఉన్నారు. ఈ ఉత్కంఠను మరింతగా పెంచుతూ హిప్-హాప్ ప్రముఖులు రఫ్తార్, డీనో జేమ్స్, డీజే సాహిల్ గులాటీలు కూడా ఉంటారు.

## సమ్మె నోటిస్ అందించిన పంచాయతీ కార్మికులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈనెల 12 న జరిగే దేశ వ్యాప్త కార్మిక, కర్షక సమ్మెలో భాగంగా కార్మికులు పంచాయతీ అధికారులకు సమ్మె నోటీసును అందజేశారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గుమస్తా తలక డదీవి శ్రీనివాసరావు కి సమ్మె నోటీసుని అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎన్ అర్జున్ రావు, పంచాయతీ మండల నాయకులు యక్కటి శ్రీనివాసరావు, రమాదేవి, జగన్ కార్మికులు పాల్గొన్నారు.

## 7వ తరగతి విద్యార్థి అనుమానాస్పద మృతి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం రుద్రవరం రెసిడెన్సీ హాస్టల్‌లో చదువుకున్న విద్యార్థి మృతి చెందగా ఈవిషయమై హాస్టల్ సిబ్బందిని వివరణ అడగగా, నూజివీడు సమీపంలోని చిన్న గ్రామంకు చెందిన విద్యార్థి అని తెలుస్తుంది. క్లాసులు ముగిసిన తరువాత ఆరుగురు విద్యార్థులు స్నానా నికి హాస్టల్ సమీపంలోని చేపల చెరువుకు వెళ్లగా మృతి చెందిన బాలుడు మునిగిపోయినట్లు మిగిలిన విద్యార్థులు వచ్చి హాస్టల్ యాజమాన్యానికి చెప్పే వరకు యాజమాన్యానికి విద్యార్థుల ఆరా లేకపోవడం స్పష్టంగా కనిపిస్తుంది.

## నేటి నుండి జిల్లా స్థాయి ఓపెన్ కబడ్డీ పోటీలు

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరుపాలెం గ్రామంలో ఈ నెల 8వ తేదీ నుండి ఉమ్మడి కృష్ణాజిల్లా ఓపెన్ కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చింతపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. లంకపల్లి ప్రకాశరావు (మాస్టర్) మెమోరియల్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 8వ తేదీ ఆదివారం నుండి 10వ తేదీ మంగళవారం వరకు మూడు రోజులపాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన జట్లు 8వ తేదీన ఉదయం లోగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. జట్ల పేర్లు నమోదు కొరకు చింతపల్లి వెంకటేశ్వరరావు 9493218899 నెంబర్ ను సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**పెదపారుపూడి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెదపారుపూడిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను పామర్రు శాసనసభ్యులు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణాన్ని రోగులకు సేవలందించే విభాగాలను ఆయన పరిశీలించారు. అలాగే ఆసుపత్రి రికార్డులను కూడా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శ్రావికతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది వివరాలు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. పేదలకు ఇబ్బంది లేకుండా సత్వర వైద్య సేవలు అందించి వారి మన్ననలు పొందాలని ఈ సందర్భంగా వైద్యాధికారిణితో పాటు సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక తహసిల్దార్ బి.శ్రీనివాస నాయక్ ఎండిఓ జె.విమాదేవి, గ్రామ సర్పంచ్ చప్పిడి సమీర, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీని భూ వివాదాలు లేని రాష్ట్రంగా మార్చేందుకు సంకీర్ణ ప్రభుత్వం ఆసక్తి చూపుతోంది



**విజయవాడ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌ను భూ వివాదాలు లేని రాష్ట్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి చూపుతోందని ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. డిసెంబర్ 2027 నాటికి భూమి సర్వేలు పూర్తి చేస్తామని, రాష్ట్రవ్యాప్తంగా రైతులు, భూ యజమానులకు అధికారిక రాష్ట్ర చిహ్నం ఉన్న పట్టా పాస్‌బుక్‌లను పంపిణీ చేస్తామని ఆయన ప్రకటించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని కలుగోట్ల గ్రామంలో శనివారం నిర్వహించిన "మీ భూమిమీ హక్కు" కార్యక్రమం కింద పట్టాదార్ పాస్‌బుక్‌ల పంపిణీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. భవిష్యత్తులో ఎవరూ రికార్డులను తారుమారు చేయకుండా, అవినీతికి అవకాశం లేకుండా పట్టాదార్ పాస్‌బుక్‌లకు రాష్ట్ర చిహ్నం, క్యూఆర్ కోడ్‌లను జారీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. భూమి రికార్డులను తారుమారు చేయడానికి ప్రయత్నించే వారిని పీడీ చట్టం కింద అరెస్టు చేస్తామని ఆయన హెచ్చరించారు. రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన తర్వాత ముఖ్యమంత్రి

## రాష్ట్ర చిహ్నంతో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నారు : సీఎం

సమావేశంలో ప్రసంగిస్తూ, భూమిని కలిగి ఉండటం ఒక భావోద్వేగం, కుటుంబానికి భద్రత కల్పించే జీవనోపాధి అని అన్నారు. వివాదాలు లేని భూమి, ప్రతి ఎకరానికి తగినంత నీరు, రైతులకు లాభదాయకమైన వ్యవసాయాన్ని అందించడానికి సంకీర్ణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. గత పాలకులు తప్పుడు విధానాల ద్వారా ప్రజలను బానిసలుగా చేసుకోవడానికి కుట్ర పన్నారని ఆయన అన్నారు. వారు లోపభూయిష్ట భూమి టైటిలింగ్ చట్టాన్ని ప్రవేశపెట్టారు, ప్రజలను వారి దయలో ఉంచడానికి ప్రయత్నించారు. వారు వారి ఫోటోలు, పేర్లను పట్టా పాస్‌బుక్‌లు, సరిహద్దు రాళ్లపై ముద్రించారు. ప్రజలు తాము అడిగిన భూమిని ఇవ్వకపోతే, వారిని సెక్షన్ 22(ఏ) కింద ఉంచారు. రీ-సర్వే ముసుగులో రూ. 700 కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులలో 80 శాతానికి పైగా భూమి సమస్యలకు సంబంధించినవని ఆయన అన్నారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూమి టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసిందని, ఇప్పుడు భవిష్యత్తులో ఎవరూ ప్రజల భూమిపై చేయి వేయకుండా బలమైన భద్రతను కల్పిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి పట్టా పాస్‌బుక్‌లో ఒక ప్రత్యేక నంబర్, క్యూఆర్ కోడ్ ఉంటుందని అన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా, ఎవరైనా భూమి వివరాలను తక్షణమే యాక్సెస్ చేయవచ్చు. మీరు మీ ఫోన్‌తో మీ పాస్‌బుక్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసినప్పుడు, ప్రదర్శించబడే మ్యాప్ మిమ్మల్ని నేరుగా మీ ఫీల్డ్‌కు మార్గ నిర్దేశం చేస్తుంది. ప్రజల ఆస్తిని రక్షించడం ప్రభుత్వ బాధ్యత. ప్రారంభంలో, డ్రాఫ్ట్ పట్టా పాస్‌బుక్‌లు జారీ చేయబడ్డాయి, ఇది భూ యజమానులు వ్యక్తిగత, భూమి



వివరాలు సరైనవేనా అని ధృవీకరించడానికి వీలు కల్పిస్తుంది. లోపాల అవకాశాన్ని తొలగిస్తూ ఈకేవైసీ ధృవీకరణ తప్పనిసరి చేయబడింది. పైలట్ ప్రాజెక్టుగా, రాష్ట్రవ్యాప్తంగా 279 గ్రామాల్లో పంపిణీ పట్టాదార్ పాస్ పుస్తకాలు ప్రారంభించబడ్డాయి, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు గ్రామాలు. ప్రస్తుతం, 1,16,870 డ్రాఫ్ట్ పాస్‌బుక్‌లు సిద్ధంగా ఉన్నాయి, వీటిలో 91,038 మందికి ఈకేవైసీ పూర్తయింది. కర్నూలు జిల్లాలో, 13 గ్రామాలలో 8,347 మంది లబ్ధిదారులకు కొత్త పట్టా పాస్‌బుక్‌లు పంపిణీ చేయబడుతున్నాయి. కలుగోట్ల గ్రామంలోనే, 1,178 కొత్త పాస్‌బుక్‌లు పంపిణీ చేయబడుతున్నాయి. ఇప్పటివరకు, 37.40 లక్షల పట్టా పాస్‌బుక్‌లు సిద్ధం చేయబడ్డాయి. వీటిలో 19 లక్షలు ఇప్పటికే పంపిణీ చేయబడ్డాయి, మిగిలిన 18.40 లక్షలు ఏప్రిల్ నాటికి పంపిణీ చేయబడతాయి. అదనంగా, 9,500 గ్రామాల్లో సర్వేలు నిర్వహించబడతాయి. పూర్తయిన తర్వాత, మరో 60 లక్షల మంది కొత్త పాస్‌బుక్‌లకు అర్హులు అవుతారు. డిసెంబర్ 2027 నాటికి అందరికీ పట్టా పాస్‌బుక్‌లను పంపిణీ చేయడమే మా లక్ష్యం...

## కలుపు సాంద్రతపై డేటా నమోదు




**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తల బృందం మండల కేంద్రంలోని దేవరకోటలో మినుము పంటలో సమగ్ర కలుపు యాజమాన్యం పై ప్రథమ శ్రేణి ప్రదర్శన పై క్షేత్ర సందర్శన సమన్వయకర్త డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సమగ్ర కలుపు యాజమాన్యం ద్వారా కొంత వరకు కలుపును తగ్గించుకోవచ్చని వివరించారు. సస్య పోషణ విభాగం శాస్త్రవేత్త డా.యం. వెంకట లక్ష్మీ మినుము పంటలో కలుపు సాంద్రత పై డేటా తీసుకున్నారు. రైతుల దగ్గర నుంచి మినుము కలుపు యాజమాన్యం ప్రథమ శ్రేణి ప్రదర్శనపై అభిప్రాయం తీసుకున్నారు.

## స్వదేశీ వస్తువులను వినియోగించాలని కోరుతూ ర్యాలీ



**పామర్రు మేజర్ న్యూస్ :** విదేశీ వస్తువుల వినియోగాన్ని నిషేధించి స్వదేశీ వస్తువులను వినియోగించాలని కోరుతూ పాఠశాలల విద్యార్థులు మండల కేంద్రమైన పామర్రులోని పురవీధులలో శనివారం ప్రదర్శన నిర్వహించారు. స్వదేశీ వస్తువుల వినియోగం ద్వారా దేశ సంపదను పెంపొందించుకోవాలని కోరుతూ నినాదాలతో ప్లే కార్డులను ప్రదర్శిస్తూ ఈ ర్యాలీని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను వినియోగించడం అలవాటు చేసుకోవాలని ఈ ర్యాలీలో నినాదాలు చేశారు. కాగా పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ఈ ర్యాలీ గ్రామస్తులను ఆకట్టుకుంది. మండలంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో కలిసి ఈ ర్యాలీ నిర్వహించారు.

## కరీముల్లా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్‌లో షేక్ కరీముల్లా తల్లి మరణించగా శనివారం స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆమె పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు పార్టీ నాయకులు మంతెన రామాంజనేయులు, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డూలో ముమ్మాటికీ జంతు కొవ్వు కలిసింది

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీలో ముమ్మాటికీ జంతు కొవ్వు వినియోగించి,కోట్లాది మంది హిందువుల మనోభావాలను జగన్ రెడ్డి ప్రభుత్వం దెబ్బతీసిందని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం స్థానిక నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు.వాస్తవాలు తెలుసుకోకుండా మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. అంబటి రాంబాబు అరెస్ట్ వ్యవహారంలో గానీ, లడ్డూ కల్తీ అంశంలో గానీ చర్చకు తాము సిద్ధమని, దమ్ముంటే సింహాద్రి రమేష్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.జగన్ మోహన్ రెడ్డి తన బంధువులైన వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిలను టీటీడీ ఛైర్మన్లుగా నియమించి, ధర్మారెడ్డి వంటి అధికారులను అడ్డం పెట్టుకుని తిరుమల పవిత్రతను భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. దేవాలయాన్ని ఒక రాజకీయ అడ్డాగా, వ్యాపార కేంద్రంగా మార్చేశారని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో ఆవుల జాడ లేదు, స్వచ్ఛమైన నెయ్యి లేదు,కేవలం రసాయనాలతో నెయ్యిని సృష్టించి, జంతువుల కొవ్వుతో కలిపిన నెయ్యిని శ్రీవారి ప్రసాదానికి వాడారు అని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ల్యాబ్ రిపోర్టులు నిజాలను నిర్ధారించినా వైసీపీ నేతలు బుకాయించడం సిగ్గుచేటని విమర్శించారు.పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు మధ్య చిచ్చు పెట్టాలని వైసీపీ నేతలు కుయుక్తులు పన్నుతున్నారని, కానీ కూటమి ప్రభుత్వం అత్యంత సమన్వయంతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. కూటమి



విడిపోతే తప్ప తమకు రాజకీయ భవిష్యత్తు లేదని వైకాపా నాయకులకు వణికి పోతున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ పట్ల టీడీపీకి ఉన్న గౌరవం గురించి సింహాద్రి రమేష్ చెప్పాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ ను పేర్ని నాని,అంబటి రాంబాబు,పోసాని కృష్ణ మురళి,రోజా తీవ్రంగా దూషించినప్పుడు రమేష్ ఎక్కడ నిద్రపోతున్నారు అని ప్రశ్నించారు వైసీపీ హయాంలో జరిగిన ప్రతి అక్రమాల పై విచారణ జరుగుతుందని, హిందూ ధర్మానికి విఘాతం కలిగించిన దోషులను చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,నాగాయలంక మండల పార్టీ అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు,కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లూరి ఇమ్మానియేలు,పార్టీ నాయకులు బండే రాఘవ, పర్చూరి దుర్గాప్రసాద్, దాసినేని శ్రీనివాసరావు,ఉప్పల ప్రసాద్, మేడికొండ విజయ్,తాడేపల్లి పాపారావు,చెన్ను బాబూరావు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ హితం కోసం ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీ

**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని పర్యావరణ రహితంగా మార్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడిలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు ఎలక్ట్రికల్ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఆ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు





ఆర్థిక అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి చేయూతనిచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదన్నారు. ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రికల్ సైకిల్ వాడకాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో డ్వాక్రా మహిళలకు వీటిని అందజేయడం జరుగుతోందన్నారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు కూడా ఈ ఎలక్ట్రికల్ సైకిళ్ళు ఎంతో దోహదం చేస్తాయన్నారు. రానున్న కాలంలో ప్రయాణ వాహనాలు కూడా ఎలక్ట్రికల్ వాహనాలుగా రూపాంతరం చెందుతాయని పేర్కొన్నారు. ముందుచూపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు వీటిని అందజేయడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 13మంది డ్వాక్రా మహిళలకు ఎలక్ట్రికల్ సైకిళ్ళను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చప్పిడి సమీర, ఎండిఓ జె.విమాదేవి, తహసిల్దార్ బి.శ్రీనివాస్ నాయక్, ఎస్ఐ ఆర్.శ్రీధర్ బాబు, వెలుగు ఏపిఎం మాణిక్యాలరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి (చంటి), పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలకా ఆంజనేయులు, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శ్రావిక లతో పాటు మండలంలోని పలువురు డ్వాక్రా మహిళలు, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భవనాలను ఉపయోగించండి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో కేవలం అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రభుత్వానికి చెందిన కోట్లాది రూపాయల ఖరీదు చేసే భవనాలు మూతబడి ఉన్నాయి అని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. శనివారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ మచిలీపట్నం మెయిన్ రోడ్డు 17వ డివిజన్ లోని కోట్ల రూపాయలు ఖరీదు చేసే "టౌన్ హాల్" మూతపడి పది సంవత్సరాలు గడుస్తున్నా దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం అని బాలాజీ ప్రశ్నించారు. గతంలో కొన్ని వేల కార్యక్రమాలు నిర్వహించిన టౌన్ హాలు నేడు మూతపడటం సాంస్కృతిక సాహిత్య సంస్థలకు తీరనిలోటని బాలాజీ అన్నారు.నగరం నడిబడ్డలో సువీసా లమైన కార్ పార్కింగ్ తో ఉన్న టౌన్ హాల్ బిల్డింగును మూసివేయడం ఎంతవరకు సమంజసం అని బాలాజీ ప్రశ్నించారు. కేవలం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పూర్తి నిర్లక్ష్యం వల్ల పవన్ మూసివేశారని బాలాజీ అన్నారు. అదేవిధంగా గత 15 సంవత్సరాలుగా నిర్లక్ష్యం కాబడిన మచిలీపట్నం టి.టి.డి కళ్యాణ మండపం కూడా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రిపేర్లు చేసి ఆధునికరించాలని బాలాజీ డిమాండ్ చేశారు. టీటీడీ కల్యాణ మండపం మూసి వేయడం వలన హిందూ బత్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని బాలాజీ అన్నారు కోట్ల రూపాయలు ఆదాయం ఉన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపాలు పనిచేయకపోవడం అధికారులకు కనిపించడం లేదా అని బాలాజీ ప్రశ్నించారు. మచిలీపట్నం జిల్లా కోర్టు సెంటర్ సాయిబాబా గుడి వెనక ఉన్న అంబేద్కర్ భవన్ కు తక్షణమే నిధులు విడుదల చేసి అంబేద్కర్ భవనం ఆధునిక వసతులు తో నిర్మించాలని బాలాజీ డిమాండ్ చేశారు. నగర ప్రజలకు అందుబాటులో ఉండే టౌన్ హాలు, టిటిడి కళ్యాణ మండపం, అంబేద్కర్ భవన్ నేడు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రవేటు కల్యాణ మండపాలు లక్షల రూపాయలలో అద్దెలు వసూలు చేసి దోపిడీకి గురి చేస్తున్నాయని బాలాజీ అన్నారు. జిల్లా ముఖ్య కేంద్రంలో విలువైన మూడు భవనాలను వెంటనే వినియోగం తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాలాజీని కోరారు.



## వక్స్ బోర్డు ఆస్తుల పరిరక్షణకై రేపు కలెక్టర్కు వినతి పత్రం

**పెడన, మేజర్ న్యూస్ :** వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం జిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని) పెడన నియోజకవర్గం సమన్వయకర్త ఉప్పల రాము ఆదేశాల మేరకు మంగళగిరిలో ఉన్న వక్స్ బోర్డు ఆస్తుల పరిరక్షణకై జిల్లా కలెక్టర్ కు సోమవారం వైయస్సార్సీపి నాయకులతో కలిసి కలెక్టర్కు వినతి పత్రాన్ని అందిస్తామని వైస్సార్సీపీ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం తెలిపారు. ఈ మేరకు పట్టణ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాక్ఫ్ బోర్డ్ ఆస్తులు మంగళగిరి ప్రాంతంలో ఉన్న 71.57 ఎకరాలు, పత్తిపాడు మల్లయ్య పాలెం ప్రాంతంలోని 232 ఎకరాలు అన్యాక్రాంతం కాకుండా చేయడానికి కృష్ణా జిల్లా కలెక్టర్ కి మెమొరండం ఇవ్వడానికి వెళ్లడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి మైనార్టీ విభాగం నాయకులు తప్పక హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా 6వార్డ్ కౌన్సిలర్ బాబులాల్, కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ సాహెబ్, 4వ ఇంచార్జ్ హుమయూన్,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ కలాం పార్టీ వైస్ ప్రెసిడెంట్ జఫరుల్లా భాష, ఆకులమన్నాడు పిఎసిఎస్ మాజీ చైర్మన్ మున్నా పెడన పట్టణ సెక్రెటరీ అబ్దుల్ మజీద్ మున్నా పెడన పట్టణ యూత్ ప్రెసిడెంట్ అబ్దుల్ సలీం ఇస్మాయిల్ బేగ్ అబ్దుల్ జిలాని, అబ్దుల్ ఇమ్రాన్, అబ్దుల్ ఆసిఫ్, అబ్దుల్ కరీం, అబ్దుల్ అజీజ్, మహమ్మద్ ఖాన్, ఆసిఫ్ తదితరులు ఉన్నారు.



## ఇంజనీరింగ్ ప్రమాణాలు తప్పనిసరి

**గన్నవరం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** ఇంజనీరింగ్ ప్రమాణాల మేరకు మాత్రమే నిర్మాణాలు ఉండాలని గన్నవరం ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సుధాకర్ ఆదేశించారు. గన్నవరం పట్టణం, గౌడ పేటలోని ఢిల్లీ వారి బజారులో నిర్మాణంలో ఉన్న డ్రైన్లను, కల్వర్టును శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎత్తుగా నిర్మించిన కల్వర్టును పగలగొట్టి స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. రాకపోకలకు ఇబ్బందిగా నిర్మితమైన కల్వర్టు సరికాదని దీన్ని తక్కువ ఎత్తులో నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఇప్పటికే నిర్మించిన కల్వర్టును పూర్తిగా తీసివేసి స్థానికులు నడిచేందుకు, ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు, కార్లు తిరిగేందుకు వీలుగా నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇంజనీరింగ్ ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అన్నారు. అదేవిధంగా కలవర్టులు నిర్మించే క్రమంలో స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మలుపులలో మరిన్ని జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ రమేష్, స్థానికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎలక్షన్స్‌లో గెలిపించుకోవాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్‌ను ఈ నెల 13వ తేదీన జరిగే ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎలక్షన్స్‌లో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్‌పై ఎంతో ఉందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. శనివారం మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు, ఆకునూరి నాగేంద్రం అధ్యక్షతన టిడిపి లీగల్ సెల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ,మన మచిలీపట్నం న్యాయవాదుల సంఘం నుండి మన తెలుగుదేశం పార్టీ కోసం ప్రతినిత్యం కష్టపడి పనిచేస్తున్న పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బార్ కౌన్సిల్ ఎలక్షన్స్ లో పోటీ చేస్తున్నారు వారి ఎన్నికల సీరియల్ నెంబర్ 105 అయి ఉన్నది. ఆ నెంబర్ పై ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ సభ్యులు, వారి మిత్రులు, కూటమి న్యాయవాద అభిమాన మిత్రులు 105 నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మన మచిలీపట్నం అభ్యర్థి అయిన పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్ ను గెలిపించాలని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ సభ్యులందరినీ గొర్రెపాటి గోపీచంద్ కోరారు. స్టేట్ బార్ కౌన్సిల్ ఎలక్షన్స్ ఈనెల 13వ తేదీన జరుగుతున్న సందర్భంగా మనకు తెలిసిన న్యాయవాదుల కుటుంబాల అందరిని మన తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా



కలుసుకుని, మన మచిలీపట్నం అభ్యర్థి అయిన పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్ విజయం కోసం కృషి చేయవలసిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు. పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రతి కార్యకర్తకు లీగల్ గా ఎంతో ఉపయోగపడ్డాడని, అలాంటి వ్యక్తిని మనం గెలిపించుకుని, మన మచిలీపట్నంనకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు మన మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ తేవాల్సిన బాధ్యత మనపై ఉంది అన్నారు.మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ కు మేమందరం అండగా ఉంటాము అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్, రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్, మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, పామర్తి నరసింహమూర్తి, సీనియర్ న్యాయవాదు లు, పరస మధుసూదనరావు, పుప్పాల వెంకటరావు, బృందావనం శ్యామ్ కుమార్, కె. ఎన్. నాగ ఆంజనేయులు, చలపాటి రాజేష్, సుజ్ఞానం శైలేష్, లంకి శెట్టి నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పడాలి

**ఇన్చార్జి కలెక్టర్ యం. నవీన్**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని ఇన్చార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ యం. నవీన్ కోరారు. కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణములోని అన్ని కార్యాలయాల సిబ్బంది అందరు, వివిధ పనుల నిమిత్తం వచ్చే అర్జీదారులు ప్రతి శనివారం సైకిల్ లేదా కాలి నడకన కార్యాలయమునకు హాజరు కావాలని, తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశాల ప్రకారం వాయు కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛ మైన గాలి కోసం కృషి చేసే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు.

## క్షేత్రస్థాయి పరిశోధనలపై విద్యార్థులు అవగాహన



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల మొవ్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు విజ్ఞాన యాత్రలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రంను సందర్శించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా డి. సుధారాణి కృషి విజ్ఞాన కేంద్రం యొక్క విధుల వివరాలు, పనితీరు కేంద్రంలో జరుగుతున్న వరి, మినుము, విత్తన ఉత్పత్తి, కెవికెలో జరుగుతున్న శిక్షణ క్షేత్ర స్థాయి పరిశోధనలు, ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాల వివరాలు తెలిపారు. జీవన ఎరువులు వాటి ఉపయోగాలు గురించి కూడా విద్యార్థులకు తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన డెమో యూనిట్స్ అయిన షేడ్ నెట్ లో మొక్కల పెంపకం, న్యూట్రి గార్డెన్, కోళ్ల పెంపకం, మేకల పెంపకం, పాడి పెంపకం, భూసార పరీక్ష కేంద్రం జీవ నియంత్రణ ప్రయోగశాల సందర్శించారు. కేవికే శాస్త్రవేత్తలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేసిన అధికారులకు అభినందనలు



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేసిన పంచాయతీ అభివృద్ధి అధికారులను అధికారులు అభినందించారు. మండల పరిధిలోని గుర్విందగుంట, రావులపాడు, మోపర్రు గ్రామాలలో నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేసినందుకు పంచాయతీ అభివృద్ధి అధికారులు విజయ్ కుమార్, చైతన్య శ్రీనివాసరావు, పుల్లారావు లు పంచాయతీ రాజ్ కమీషనర్ ఇచ్చిన ప్రశంసా పత్రాలను శనివారం గుడివాడ డిడిఓ సునీతా శర్మ, డివిల్ పిఓ సంపత్ కుమారిల చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎండిఓ జె.విమాదేవి, డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్ తదితరులు ప్రశంసా పత్రాలు అందుకున్న పంచాయతీ అభివృద్ధి అధికారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన నిఖిలశ్రీని సత్కారం



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** ఇటీవల విడుదలైన గ్రూప్ - 1 ఫలితాల్లో విజయం సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన భాగం నిఖిలశ్రీని పశ్చిమ ఇబ్రహీంపట్నంలోని ఆమె నివాసంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. నిఖిలశ్రీ విజయం మన ప్రాంతానికి గర్వకారణమని, ఆమెను ప్రోత్సహించి ఈస్థాయికి ఎదిగేలా చేసిన ఆమె తల్లిదండ్రులు వెంకట రవి శ్రీరామచంద్ర - గీతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# అంబాపురంలో ఆక్రమించిన ఆ భూమి ఎస్సీ స్మశానవాటికదే..!



**గతంలోనే సబ్ డివిజన్ చేసేసిన అధికారులు?**

**మళ్ళీ ఆ స్థలంపై కబ్జాకోరుల కన్ను**

**గోప్యంగా ఉంచుతున్న విఆర్ వో**

**కబ్జాకోరులతో అధికారులు చేతులు కలుపుతున్నారని వెల్లువెత్తుతున్న ఆరోపణలు**

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** కబ్జాకోరులు ఆఖరుకు ఎస్సీ స్మశాన వాటికను వదలడం లేదు. ఏకంగా స్మశానం కు చెందిన 35 సెంట్లను కబ్జా చేసేందుకు అడ్డదారులెన్నో తొక్కుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. గతంలోనే ఎస్ సి స్మశాన వాటికకు చెందిన స్థలంగా సబ్ డివిజన్ చేసినా అధికారుల అండదండలతో కబ్జా చేయాలని ఏకంగా స్మశాన స్థలంలోనే కంచె ను తొలగించి రాళ్ళను పాతేశి దారి అన్నట్లుగా సృష్టించడం ప్రస్తుతం అంబాపురంలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే అంబాపురం గ్రామంలో సర్వే నంబర్ 6 లో ఎస్సీ స్మశాన వాటిక ఉంది. అయితే ప్రస్తుతం కబ్జాకోరులు ఆక్రమించాలని చూస్తున్న భూమిని గతంలోనే దాదాపు 35 సెంట్లను అధికారులు ఎస్సీ స్మశాన వాటిక కింద సబ్ డివిజన్ చేశేశారు. కాని ఈ విషయాన్ని గోప్యంగా ఉంచుతున్నారని ప్రచారం జరుగుతుంది. కాని ఇప్పటికే ఆ భూమిలో చనిపోయిన వారిని ఇక్కడే పూడుస్తున్నారు. అయినప్పటికీ కబ్జా రాయుళ్ళు మాత్రం అక్కడ ఉన్నటువంటి కంచె ను తొలగించి ఏకంగా రాళ్ళను పాతేసి పక్క స్థలంలోకి దారి అన్నట్లుగా సృష్టించడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. అయితే అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళిన పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికంగా ఉన్న విఆర్ వో దృష్టికి తీసుకెళ్ళినా ఈ స్మశానవాటిక వైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కబ్జారాయుళ్ళకు అండగా నిలుస్తుండడంతోనే సబ్ డివిజన్ అంశాన్ని గోప్యంగా ఉంచుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. గతంలో కూడా విఆర్ వో పై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.



నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి ఉన్నతాధికారులను వివరణ కోరగా స్మశాన వాటిక కబ్జా సమాచారం అందిందని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తామని చెప్పారు. మరోవైపు ఎమ్మార్పీఎస్ నేతలు సైతం ఈ వ్యవహారంపై మండిపడుతున్నారు. కలెక్టర్ ను, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును కలిసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనప్పటికీ సున్నితమైన అంశాలపై అధికారులు నిర్లక్ష్యంగా వదిలేయడం కరెక్ట్ కాదని అంబాపురం వాసులు వాపోతున్నారు. చూడాలి ఇప్పటికైనా అంబాపురం విఆర్వో సబ్ డివిజన్ అయిన విషయాన్ని బయటపెడతారా లేక కబ్జాకోరులకు అండగా నిలుస్తారా అనేది.. 6 గ్రామాల విఆర్వో అవినీతి అక్రమాలపై మరిన్ని కథనాలు తరువాయి సంచికలో...



## గాయపడ్డ సూది రెడ్డి సురేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం గడ్డమణుగు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సూదిరెడ్డి సురేష్ ఇటీవల గాయపడ్డారు. ఆయన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గడ్డమణుగు గ్రామంలోని వారి నివాసానికి విచ్చేసి శనివారం పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. స్థానిక నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు కొండపల్లి మేజర్ నీటి సంఘం అధ్యక్షులు బొబ్బూరి వెంకటరావు గ్రామ పార్టీ అధ్యక్షులు నూతక్కి రాజా సీనియర్ టిడిపి నేత బుస్సు కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## 12 న జరిగే నిరసనలను జయప్రదం చేయండి



**మొవ్వ మేజర్ న్యూస్:** రైతు కౌలు రైతు వ్యవసాయ కార్మికుల, వృత్తిదారుల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 12వ తేదీన గురువారం ఉదయం 10 గంటలకు నిడుమోలు సెంటర్లో జరిగే నిరసన కార్యక్రమాలను జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ నిడుమోలు గ్రామంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం. నారాయణరావు రైతు సంఘం నాయకులు మద్దుల. బసవరావు,మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉప్పలపు. వెంకటాద్రి, గ్రామ నాయకులు జొన్నలగడ్డ. వాసు, ఉపాధి హామీ కార్మికులు రంగమ్మ,కల్లేపల్లి. శేషమ్మ ఏడుకొండలు, రాజేశ్వరి, నెరుసు. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ - 2 విజేత నందం నాగరాజుకు టీడీపీ నేతల ఘన సన్మానం దుస్తులు, నగదు బహూకరణ

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కంటిచూపు లేకున్నా ఆత్మవిశ్వాసంతో ఉన్నత చదువులు చదువుకుని గ్రూప్ 2 పోస్టు సాధించిన నందం నాగరాజును చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని ఆధ్వర్యంలో శనివారం టీడీపీ నేతలు ఘనంగా సన్మానించారు. అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. లక్ష్మీపురం శివారు సాలిపేటలోని నాగరాజు స్వగృహానికి వెళ్లిన టీడీపీ నేతలు నాగరాజు కష్టపడి సాధించిన విజయాన్ని తెలుసుకుని అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదువుకుని పోటీ పరీక్షలు రాశానని, గెజిటెడ్ ఆఫీసర్ కావాలన్నదే తన లక్ష్యమని నాగరాజు తెలిపారు. పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని నేతలు ఆకాంక్షించి నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజును, తల్లి వెంకటేశ్వరమ్మను కనపర్తి శ్రీనివాసరావు చేతులమీదుగా దుశ్శాలువాలతో సన్మానించి నూతన దుస్తులను ముమ్మనేని నాని అందచేశారు. గ్రామానికి చెందిన యార్లగడ్డ ట్రేడర్స్ అధినేత యార్లగడ్డ శ్రీనివాసరావు రూ.5 వేలను నాగరాజుకు బహూకరించారు. మం డల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, కార్పోరేషన్ డైరెక్టర్లు బోలెం నాగమణి,



పైడిపాముల స్వప్న, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, టీడీపీ నేతలు పరుచూరి దుర్గాప్రసాద్, మోర్ల శివ, షేక్ నబీఘోరీ, ఏసి. బాబు, అంబటి భువనేశ్వరరావు, అమీర్ జాని, బుల్లా కిషోర్, మేడికొండ విజయ్, రవిబాబు, సుబ్బు, నజరానా, అనగాని నాగేశ్వరరావు, విశ్రాం త ఈవోఆర్డీ దాసి సీతారామరాజు, సూదాని పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సహకార స్ఫూర్తితో కొండపల్లి బొమ్మకు సరికొత్త శోభ






**కళాకారులు ఐక్యంగా అడుగులు వేసి కళను కాపాడుకుందాం**

**ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కళా తేజస్సుకు సరైన వేదిక**

**గ్రామీణ కళాత్మక ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి**

**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**కొండపల్లి, ఫిబ్రవరి 07, మేజర్ న్యూస్ :** కొండపల్లి బొమ్మల కళాకారుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడంతో పాటు ఈ కళను తరతరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు కృషిచేస్తున్నామని.. ఇదేవిధంగా కళాకారులు కూడా సహకార స్ఫూర్తితో ఐక్యంగా అడుగులు వేసి కళను మరింత విశ్వవ్యాప్తం చేయడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం కొండపల్లి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో హస్తకళాకారుల సహకార సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. శతాబ్దాల చారిత్రక ఔన్నత్యమున్న కొండపల్లి బొమ్మకు మరింత ప్రాచుర్యం తెచ్చేందుకు చేయిచేయి కలపాల్సిన అవసరముందని.. కళాకారులు ఐక్యంగా ముందడుగు వేస్తే కళకు మరింత వైభవం వస్తుందని పేర్కొన్నారు. ఇందుకు కళాకారులు ముందుకొచ్చారు. ప్రభుత్వ కృషిని సద్వినియోగం చేసుకుంటూ కళకు కొత్త జీవం తెస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని, ప్రభుత్వ కృషిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొండపల్లి బొమ్మలు కేవలం కళాకృతులు మాత్రమే కాదని.. మన ఘన సాంస్కృతిక వారసత్వ సంపదకు ప్రతీకలని, సామూహిక శక్తితో ఆర్థిక స్థిరత్వం తద్వారా కళ వైభవ వ్యాప్తి విస్తృతమవుతుందన్నారు. కొత్త డిజైన్లకు సంబంధించి కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన కొండపల్లి బొమ్మల ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా, భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ అభివృద్ధితో పాటు కొండపల్లిని ఒక మోడల్ గ్రామీణ సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా మార్చడానికి చొరవచూపుతున్నామన్నారు. కొత్త ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన, బ్రాండింగ్, ఎస్‌హెచ్‌జీ వ్యవస్థాపకత వంటి వాటికి ఉపయోగపడుతుందని, గ్రామీణ కళాత్మక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, కొండపల్లి బొమ్మల కళాకారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గౌతమ్ స్కూల్ 38వ వార్షికోత్సవంలో ప్రభుత్వ విప్ బొండా









**విజయవాడ సెంట్రల్,మేజర్ న్యూస్ :** శనివారం 33వ డివిజన్ బిఆర్‌టిఎస్ రోడ్డు, ఘంటసాల సంగీత కళాశాల ప్రాంగణంలో పాండ్రంకి గౌతమ్ విద్యాసంస్థల దుర్గాపురం బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గౌతమ్ స్కూల్ 38వ వార్షికోత్సవ (అన్యువల్ డే) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, విద్య ద్వారానే విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతంగా మారుతుందని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ విద్యా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో, కష్టపడి చదివి మంచి లక్ష్యాలను సాధించాలని సూచిస్తూ ప్రేరణాత్మక సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ వీరమాచినేని లలిత కిషోర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, డివిజన్ ప్రెసిడెంట్ దాసరి జయరాజు, గౌతమ్ విద్యాసంస్థల చైర్మన్ పాండ్రంకి చంద్రశేఖర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో కార్యదర్శికి అస్వస్థత



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ గ్రామ పంచాయతీ గ్రామపంచాయతీ కార్యదర్శి కె.వి. సోమేశ్వరరావు విధి నిర్వహణలో ఉన్న సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. మొవ్వ గ్రామ శివారులో గల జయలక్ష్మి సి ఫుడ్స్ రొయ్యల ఫ్యాక్టరీ నుంచి పంచాయతీ కి రావలసిన పన్ను వసూలు నిమిత్తం ఫ్యాక్టరీకి తమ శాఖ కు చెందిన మరో అధికారిని వెంటబెట్టుకుని వెళ్లడం జరిగింది.అయితే ఆ కార్పొరేట్ సంస్థ ప్రతినిధి పన్ను చెల్లింపుకు మరో వాయిదా కావాలని కోరడంతో ఈ పన్ను వసూళ్ల కు సంబందించి ఆశాఖ అధికారులు నిర్ణిత లక్ష్యాలను పెట్టడం తో ఆందోళన కు వత్తిడి కి గురై స్వల్ప చాతీ నొప్పి తో అక్కడే కార్యదర్శి సోమేశ్వరరావు కుప్ప కూలి పడి పోవడం జరిగింది. అక్కడే ఉన్న స్థానికులు హుటాహుటిన మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడం తో మెరుగైన వైద్యశీ కోసం మొవ్వ ఆసుపత్రి వైద్యులు సిఫార్సు మేరకు చల్లపల్లి లోని హాస్పిటల్ కు తరలించడం జరిగింది. కార్యదర్శి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. నిరంతర విధులు, సెలవులు లేకుండా విధించిన పనులు, అలాగే ఉన్నతాధికారుల నుంచి వచ్చిన మితిమీరిన ఆదేశాలు, పని వత్తిళ్లే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని సహోద్యోగులు ఉద్యోగ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ స్థాయిలో ఇప్పటికే సిబ్బంది కొరత ఉన్నప్పటికీ అదనపు బాధ్యతలు అప్పగించడం వల్ల తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడి ఏర్పడుతోందని వారు అంటున్నారు. ఈ ఘటనపై అధికారులు స్పందించి, కార్యదర్శుల పని పరిస్థితులపై సమీక్ష చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటి కైనా నిరంతరం పెరుగుతున్న కార్యదర్శుల కష్టాలపై ఉద్యోగ సంఘాల నేతలు ప్రేక్షక పాత్రను పెరుగుతున్న పనివత్తిళ్ళకు సంబందించి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య ను పరిష్కరించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

# బొండా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగింపు





**విజయవాడ సెంట్రల్,మేజర్ న్యూస్ :** శనివారం సాయంత్రం మాచవరం ఎస్ఆర్ఆర్ సివిఆర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఆలా. శ్రీకాంత్ యాదవ్, ప్రకాష్ ఆధ్వర్యంలో గత 10 రోజులుగా ఘనంగా కొనసాగిన బొండా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది.. ఈ టోర్నమెంట్‌లో పోటీల్లో పాల్గొన్న విజేత జట్లకు మొదటి బహుమతి అమ్మ క్యాటరర్స్ జట్టుకు రూ.50,000, రెండవ బహుమతి తపస్వి జ.జ జట్టుకు రూ.25,000, మాన్ ఆఫ్ ది సిరీస్‌గా అమ్మ క్యాటరర్స్ జట్టుకు చెందిన ఎం. శ్రీనుకి బహుమతులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, తెలు గుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ, బొండా రవితేజ, డివిజన్ కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు మళ్లించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. బొండా ప్రీమియర్ లీగ్ వంటి టోర్నమెంట్లు గ్రామీణ, పట్టణ స్థాయి యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా నిలుస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా యువతను ప్రోత్సహించే ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి జట్టును అభినందించారు.. ప్రత్యేక ఆకర్షణగా విజేతలకు బహుమతుల ప్రదానం అనంతరం, బొండా ఉమామహేశ్వరరావుపై తెలంగాణ గద్దర్‌తో రూపొందించిన ప్రత్యేక గీతం (వీడియో) విడుదల కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ గీతం కార్యక్రమానికి హాజరైన వారి లో విశేష ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యానికి పెద్దపీట

**విజయవాడ సెంట్రల్,మేజర్ న్యూస్ :**శనివారం 24వ డివిజన్ రెడ్ సర్కిల్ పరిధిలోని బిషప్ హాజరయ్య బాలికల హై స్కూల్ నందు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ, అందత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించడమైనది. ఈ కంటి పరీక్షలలో దృష్టిలోపం కలిగిన 35 మంది విద్యార్థినులను గుర్తించి, వారికి ఉచితంగా కళ్లజోడులు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థినుల కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని, దృష్టిలోపం ఉన్న విద్యార్థినులకు స్వయంగా కళ్లజోడులు అందజేశారు.. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో చదువుకునే ప్రతి పిల్లవాడికి ఈ ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు, గవర్నమెంట్ స్కూల్స్, ప్రైవేట్ స్కూల్స్, అలాగే ఎయిడెడ్ స్కూల్స్ అన్న తేడా లేకుండా ప్రతి విద్యార్థికి సమానంగా మద్దతు అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 65 లక్షల మంది విద్యార్థులకు “తల్లికి వందనం” పథకం ద్వారా ప్రతి సంవత్సరం నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, అలాగే గవర్నమెంట్, గవర్నమెంట్ ఎయిడెడ్ స్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు యూనిఫార్మ్స్, టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, షూస్, బెల్ట్స్ వంటి చదువుకు అవసరమైన అన్ని సదుపాయాలను ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. కార్పొరేట్ స్కూల్స్‌కు ఏమాత్రం తీసిపోకుండా పిల్లలకు నాణ్యమైన విద్య, మంచి భవిష్యత్తు కల్పించేందుకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందని అన్నారు. అదేవిధంగా డొక్కా సీతమ్మ పేరు మీద విటమిన్లు, మినరల్స్, ప్రోటీన్స్ సమపాళ్లలో ఉండేలా నాణ్యమైన పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టితో హెల్త్ డిపార్ట్‌మెంట్ ద్వారా నియమిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన సందర్భాలలో మందులు కూడా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ కంటి పరీక్ష శిబిరం కూడా ఆ దిశలో చేపట్టిన ఒక ముఖ్యమైన కార్యక్రమమని అన్నారు. ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చయినా విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రి నేతృత్వంలో, గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో ప్రతి పిల్లవాడికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని అన్నారు. ఈ బిషప్ హాజరయ్య బాలికల హై స్కూల్ ఎంతో చరిత్ర కలిగిన విద్యాసంస్థ అని, ప్రత్యేకంగా బాలికల కోసం ఏర్పాటు చేసిన ఈ పాఠశాల నుంచి చదివిన అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్, ఆర్డీవోలు, కలెక్టర్లు వంటి ఉన్నతాధికారులుగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ పాఠశాల ఈరోజు కూడా విద్యా నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా ముందుకు సాగుతుండటం గర్వకారణమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ, డాక్టర్ మూర్తి, స్కూల్ యాజమాన్యం, గడ్డం రాజు, గాజుల రవి తదితరులు పాల్గొన్నారు...

# ఏపిఎన్‌జిజివో సంఘంలో విద్యాసాగర్ చరిత్రకారుడు



**ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా ప్రస్థానం ప్రారంభం**

**విషయపరిజ్ఞానంతో జాతీయ స్థాయి నాయకుడిగా గుర్తింపు**

**ఉద్యమాల నిర్వహణలో ప్రత్యేక శైలి**

**ఉద్యోగుల మనోభావాలకు అనుగుణంగా కార్యాచరణ**



**విజయవాడ మేజర్ న్యూస్ :** మూడున్నర దశాబ్దాల క్రితం ఎన్సిసి విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన ఒక సాధారణ వ్యక్తి నేడు రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ దారి దీపమై నిలిచారు. తనకు ఉన్న అద్భుతమైన విషయ పరిజ్ఞానంతో ఏపీ ఎన్జీజీవో సంఘంలో 1992లో ఎన్జీవో అసోసియేషన్ లో విజయవాడ నగర శాఖ ఈసీ మెంబర్ గా సంఘంలోకి ప్రవేశించిన ఆయన అనతి కాలంలోనే జిల్లాస్థాయిలో వివిధ పదవులను అలవోకగా నిర్వహించారు. గుంటూరు జిల్లా పొన్నూరులో జన్మించిన అలపర్తి విద్యాసాగర్ సైన్స్‌లో గ్రాడ్యుయేషన్, హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1987లో ఎన్సిసి విభాగంలో ఒక చిరుద్యోగిగా జీవితం ప్రారంభించారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను గుర్తించిన అప్పటి ఎన్జిజీవో నాయకత్వం ఆయనను ప్రోత్సహించింది. తొలి నుంచి సేవా భావం, నాయకత్వ లక్షణాలు కలిగిన విద్యాసాగర్ అతి తక్కువ సమయంలోనే రాష్ట్రస్థాయి నాయకుల ప్రశంసలు అందుకున్నారు. ఆయనకు ఉన్న అపారమైన జ్ఞానాన్ని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. తనకున్న ప్రత్యేక నాయకత్వం లక్షణాలతో ఎన్జీవో శాఖలో రెండు పర్యాయములు జాయింట్ సెక్రటరీగా, జిల్లా కోశాధికారిగా రెండు పర్యాయములు పదవి బాధ్యతలు నిర్వహించారు. 2005లో జిల్లా కార్యదర్శిగా ఎన్నిక, 2008 నుంచి జిల్లా సంఘ అధ్యక్షుడిగాఎన్నిక, జిల్లా జేఏసీ చైర్మన్ గా, జిల్లా అధ్యక్షుడిగా ఆరుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యాసాగర్ ఆధ్వర్యంలోనే విజయవాడలో బహుళ అంతస్తుల ఆధునాతన ఎన్జీవో హోం నిర్మాణం. లిఫ్టు, సెంట్రల్ ఎయిర్ కండిషన్ లో సమావేశ మందిరాలు, గెస్ట్ హౌస్‌లు, అధునాతన సౌకర్యాలు గల భవంతిని నిర్మించడం ఆ రోజుల్లో సంఘ భవనాల్లో రాష్ట్రంలో అదే ప్రథమం. ఉద్యమాలకు నెలవైన విజయవాడలో ఉద్యమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో కీలక పాత్ర..రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో సంధానకర్తగా, వ్యూహకర్తగా కీలక బాధ్యతలు నిర్వహించారు. తనకు ఉన్న అపారమైన విషయపరిజ్ఞానంతో ప్రసార మాధ్యమాలలో జరిగిన చర్చా కార్యక్రమాలలో మంచి వక్తగా నిలబెట్టాయి. ప్రభుత్వం వద్ద, ప్రభుత్వ అధికారుల వద్ద మంచి సంబంధాలు కలిగి ఉండటం విస్తృతమైన నెట్వర్క్‌ని కలిగి ఉండటం, అటువంటి సంబంధాలను ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వినియోగించడంలో ఆయనకు ఉన్న ప్రత్యేక శైలి గతంలో మరెవ్వరికీ లేదని చెప్పడంలో అతిశయోక్తి కాదు. ఏ సబ్జెక్టు మీద నైనా అనర్గంగా మాట్లాడగలటం, ఉద్యోగుల సర్వీస్ విషయాలు, సంబంధిత విషయాలతో పాటు అన్ని విషయాలలో మంచి ఆలోచన కలిగి ఉండటం ఆయనకు మాత్రమే కలిగిన ఒక ప్రత్యేక లక్షణం. చలో విజయవాడ, బిఆర్‌టిఎస్ ఉద్యమంలో స్థల ఎంపిక నుంచి ఏర్పాట్లు వ్యూహాలు అన్నిటిలోనూ కీలక పాత్ర పోషించి ఉద్యమం సఫలీకృతం చేసే బాధ్యతను జేఏసీ చైర్మన్ లందరూ విద్యాసాగర్ మాత్రమే చేయగలరని భావించడం అతని నాయకత్వ లక్షణానికి నిదర్శనం. అది అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కన్నెర్ర చేయటానికి కారణమైంది. అయినా సరే ఆయన వెనక్కు తగ్గలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలలో నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడుగా గుర్తింపు పొందటం, మూడు భాషల్లో అనర్గళంగా ప్రసంగించగలగటం ఆయనకు ఉన్న ప్రత్యేక లక్షణాలలో ఒకటి. ఏపీ ఎన్జీ జీవో సంఘంలో ఏ సమస్య వచ్చినా చిక్కుముడులు ఎదురైనా ట్రబుల్ షూటర్ గా దశాబ్దాలు తరబడి గుర్తింపు పొందారు. ఉద్యోగుల్లో అతి చిన్న ఉద్యోగి అయినా కాంట్రాక్టు ఉద్యోగం అయినా ఔట్సోర్సింగ్ ఉద్యోగైన విస్తృతమైన పరిచయాలు, వారిలో ఒకరిగా మెలగడం... ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ స్వరోత్సవాలను విజయవాడలో ఐదు రోజులపాటు జయప్రదంగా విజయవాడ లో నిర్వహించటం, 19వ రాష్ట్ర మహాసభలను విజయవాడలో నిర్వహించడం. విజయవాడ బి.ఆర్.టి.ఎస్. ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. సంఘంలోని వివిధ విభాగాల నాయకులందరూ కలిసి రాష్ట్ర జేఏసీ, దాని పూర్తి బాధ్యతలు విద్యాసాగర్ కి అతని మీద పెట్టుకొని నమ్మకానికి నిదర్శనం... 01 జనవరి 2025 న ఎన్జీవో సంఘం రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరణ,01 జూన్ 2025 నుంచి ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించారు. ఆ రోజు నుంచి ఏపీ జెఎసి చైర్మన్ గా కూడా పనిచేస్తున్నారు. ఎన్జీవో సంఘ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రతి జిల్లా, తాలూకా విస్తృతంగా పర్యటించి, పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహించి సంఘ ప్రతిష్టను పెంచారు. కొత్త జిల్లాల ఏర్పాటు, సంఘ మెంబర్షిప్ డ్రైవ్ మీద ప్రత్యేక దృష్టి సారించి ప్రతి నాయకుడు మేంబర్ దగ్గరికి, టేబుల్ దగ్గరికి వెళ్ళేటట్లు చేశారు, సంఘ సభ్యత్వాన్ని మూడు రెట్లు పైగా పెంచారు. ప్రభుత్వంతో దశల వారీగా చర్చలు జరిపి ఇప్పటికి 15 వేల కోట్ల రూపాయల బకాయిల చెల్లింపు, ఒక డిఏ చెల్లింపు, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ మంజూరు, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్లు తదితరు అంశాలను సాధించడం విద్యాసాగర్ నాయకత్వంలోనే జరిగింది. విద్యాసాగర్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాతే మూడు, నాలుగు సంవత్సరాల నుంచి అపరిష్కృతంగా ఉన్న జిపిఎఫ్, ఏపీజిఎల్ఐ గ్రూప్ ఇన్సూరెన్స్, మెడికల్ రీయంబర్స్మెంట్, సిపిఎస్ కంట్రిబ్యూషన్ వంటి క్లిష్టమైన తదితర అంశాలన్నీ వేగవంతంగా పరిష్కారమయ్యాయి. లక్షలాదిమంది ప్రభుత్వ ఉద్యోగులకు సారథ్యం వహించే నాయకుడికి ఉండాల్సిన అత్యుత్తమ లక్షణాలన్నీ పుణికి పుచ్చుకున్న అలపర్తి విద్యాసాగర్ రెండవసారి ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడిగా ఆదివారం భారీ జన సందోహం మధ్య ఊరేగింపుతో తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించనున్నారు.

## విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్సై



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రు లోని కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు వివిధ చట్టాలపై స్థానిక ఎస్సై-2 విజయభాస్కర్ శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఎన్డిపిఎస్ చట్టం, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, లోన్ యాప్ మోసాలు, డయల్ 112పై అవగాహనను కల్పించారు. సమాజ భద్రత, విద్యార్థుల రక్షణ లక్ష్యంగా అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఎస్ఐ విజయభాస్కర్ తెలిపారు. ఎన్ డి పి ఎస్ చట్టం కింద మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యలపై వివరించారు. అలాగే ఫోక్సోచట్టం ద్వారా పిల్లల భద్రత, మంచి స్పర్శచెడు స్పర్శ గురించి తెలియజేస్తూ, ఎలాంటి భయం లేకుండా ఫిర్యాదు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. సైబర్ నేరాలపై మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, ఓటిపి మోసాలు, లోన్ యాప్ ద్వారా జరిగే మోసాల గురించి అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్, సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో వెంటనే పోలీసు సహాయం కోసం డయల్ 112 ఉపయోగించాలని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం ప్రశ్నోత్తరాల కార్యక్రమం నిర్వహించగా విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇటువంటి అవగాహన కార్యక్రమాలకు సహకరిస్తామని తెలిపారు. సురక్షితమైన, అవగాహన కలిగిన సమాజ నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.సామ్రాజ్యం, ఉపాధ్యాయులు కాలేపు కుమార్, లక్ష్మీరాధ, శివరామ్, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వీరమ్మ తల్లి శిడిబండిలో పాల్గొన్న ఎమ్మెల్యే

**పామర్రు మేజర్ న్యూస్:** ఉయ్యూరులో జరుగుతున్న వీరమతల్లి సంబరాలలో భాగంగా శనివారం జరిగిన శిడిబండి కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. శిడిబండి కార్యక్రమంలో పెళ్ళికొడుకుగా కూర్చునే ఉయ్యూరు విక్రమ సింహ అనే యువకుడిని ఈ సందర్భంగా ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి, పమిడిముక్కల సీఐ చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన మొవ్వ సభలు





**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ లో యేసే జవాబు సహవాస అధ్యక్షులు వి. పరిశుద్ధ రాజు ఆధ్వర్యంలో ఈనెల 5,6,7 మూడు రోజులపాటు లైఫ్ గివర్స్ గ్రౌండ్‌లో జరిగిన మొవ్వ సభలు దేవుని నామానికి మహిమ కరంగా జరిగి శనివారంతో ముగిశాయి. ఈ సభలలో ఆత్మ పూర్ణులైన ప్రముఖ దైవజనులు పాల్గొని క్రీస్తు రక్షణ సువార్త సందేశాలు అందించారు. జిల్లా నలుమూలల నుంచి అనేకమంది విశ్వాసులు ఈ సభలో పాల్గొని దైవ ఆశీర్వాదములు పొందుకున్నారు. సువార్త గాయకుల సుమాధుర సంగీతం తో ఆధ్యాత్మిక గీతాలు విశ్వాసులను అలరించాయి. ఘనమైన విద్యుత్ దీప అలంకారాలతో ఆహ్లాదకర వాతావరణంలో దిగ్విజయంగా జరిగాయి. ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన మార్గంలో నడవాలని తద్వారా దేశంలో శాంతి సమాధానం నెలకొంటుంద పాస్టర్ పరిశుద్ధ రాజు అన్నారు. తమ జీవితాలు ఆనందకరంగా కొనసాగుతాయని, ఇంత గొప్ప సేవ పరిచర్య చేస్తున్న పాస్టర్ పరిశుద్ధ రాజును పలువురు విశ్వాసులు అభినందించారు. పాస్టర్ ఫిలిప్, ఇతర సాంకేతిక సిబ్బంది సహకరించారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999